ప్రజాశక్తి

శనివారం 2 సెప్టెంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

వర్షం కురవక..సాగు సాగక..

- రైతులకు అనుకూలించని ఖరీఫ్
- 7 మండలాల్లో అత్యల్పంగా వర్షపాతం
- 13 మండలాల్లో అంతంత మాత్రమే..
- వరి సాగు సగం మాత్రమే..
- దిక్కుతోచని స్థితిలో జిల్లా రైతాంగం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఖరీఫ్‌లో బాపట్ల జిల్లాలో వర్షం సరిపడా కురవలేదు. వర్షాభావం కారణంగా పంటల సాగు అనుకున్న విధంగా ముందుకు సాగలేదు. ఏడు మండలాల్లో అత్యల్పంగా వర్షపాతం నమోదు కాగా.. 13 మండలాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. ఐదు మండలాల్లోనే సాధారణ వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఖరీఫ్‌లో లక్షా తొమ్మిది వేలా 169 హెక్టార్లకు గానూ 57,966 హెక్టార్లలో మాత్రమే వరిపంట సాగయ్యింది.

జిల్లాలో 3.79 లక్షల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందాల్సి ఉంది. జూన్, జూలై నెలల్లో కొద్ది పాటి వర్షాలు కురిశాయి. కానీ ఆగస్టులో గతంలో ఎన్నడూ లేని రీతిలో వర్షం అనేది లేకపోయింది. మాగాణి సాగు ముమ్మరం కావాల్సిన ఆగస్టులో వర్షాలు పడకపోవడంతో రైతాంగం తమ వ్యవసాయ పనులు నిలుపుదల చేయాల్సి వచ్చింది. వర్షాలు లేక జిల్లాలోని బట్టిప్రోలు, రేపల్లే వ్యవసాయ డివిజన్ల పరిధిలో కొందరు రైతులు ఎద పద్ధతిలో వరి సాగుకు సిద్ధపడ్డారు. కొందరు రైతులు కొన్ని చోట్ల వరినార్లు పోసి నాట్లు వేసేందుకు సిద్ధపడ్డారు. జిల్లాలో కృష్ణా పశ్చిమ కాలువ ద్వారా కొంత మేర సాగు నీరు విడుదల అవుతున్నందున కొంత మేర వరి నాట్లు వేశారు. కానీ ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు కృష్ణా కాలువ ఆ దిగువన ఉన్న కొమ్మమూరు కాలువ ద్వారా సరిపడా సాగు నీరు రానందున వరి సాగు నిలిచిపోయింది. జిల్లాలో కొమ్మమూరు కాలువ దుగ్గిరాల లాకుల నుంచి దిగువకు పంట కాలువల ద్వారా సాగు నీరు వచ్చే పరిస్థితి లేకపోవడంతో బాపట్ల, చీరాల, చినగంజాం ప్రాంతాల్లో లక్ష ఎకరాల్లో వరి సాగు ప్రశ్నార్థకమైంది. వర్షాలు ▶ 2లో



కారంచేడు దుక్కులు దున్ని ఉన్న మాగాణి భూములు



బల్లికురవ సబ్‌స్టేషన్ వద్ద రాస్తారోకో చేస్తున్న రైతులు

విద్యుత్ కోతల వల్ల

పంటలు ఎండిపోతున్నాయి..

బల్లికురవ సబ్‌స్టేషన్ వద్ద రైతుల రాస్తారోకో

8లో ▶



మాట్లాడుతున్న రమాదేవి

ఇవి ప్రజా ప్రభుత్వాలు కావు..

- అదానీ, అంబానీ క్షేమాన్ని కోరేవి..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

8లో ▶



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

సిపిఎం పోరుబాట..

పాదయాత్రను జయప్రదం చేయండి

- ఈ నెల 10 నుంచి 23 వరకు నిర్వహణ
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ వెల్లడి

8లో ▶



ఎరువులను సీజ్ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ముప్పవరంలో అక్రమంగా ఎరువుల తయారీ

- విజిలెన్స్ అధికారుల దాడి
- 2.11 మెట్రిక్ టన్నులు సీజ్

2లో ▶

ముప్పవరంలో అక్రమంగా ఎరువుల తయారీ

- గోడౌన్‌పై అకస్మాత్తుగా దాడి చేసిన విజిలెన్స్ ఉన్నతాధికారులు - రూ.4.7 కోట్ల విలువైన 2.11 మెట్రిక్ టన్నులు సీజ్

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని ముప్పవరం కేంద్రంగా అక్రమంగా ఎరువులు మరియు పురుగు మందులు తయారు చేస్తున్న విజయదుర్గ పాస్ఫేట్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోడౌన్‌పై శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. రీజినల్ విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు, విజిలెన్స్ ఏవో వాసంతి, సిఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఎస్పీ మాట్లాడారు. ఇంకొల్లు గ్రామానికి చెందిన వేటూరి వెంకటేశ్వర్లు 2016లో విజయదుర్గ ఫాస్పేట్ అని ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీని ప్రారంభించాడన్నారు. ఈ కంపెనీ ద్వారా పెద్ద మొత్తంలో ఎరువులను విదేశాల నుంచి తెప్పించి చిన్నచిన్న ప్యాకెట్ల రూపంలో అమ్ముకోవటానికి అనుమతి ఉందని, కానీ దానికి విరుద్ధంగా విదేశాల నుంచి తెచ్చిన వాటి నాణ్యతను తగ్గించే విధంగా ఎరువులకు రకరకాల ముడి పదార్థాలు, కలర్స్‌కు రంగులను కలిపి విక్రయిస్తున్నట్లుగా తేలిందని చెప్పారు. గోడౌన్‌లో ప్రస్తుతం 2.11 ట్రిక్ టన్నుల ఎరువులు ఉన్నాయన్నారు. వీటి విలువ సుమారు రూ.4.7 కోట్లని తెలిపారు. ఎరువులకు యూరియాను, ఫాస్పేట్‌ను మిక్స్ చేసి రీప్యాక్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దీని వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందని ఏవో సుబ్బారెడ్డి తెలిపారు. వెంకటేశ్వర్లుకే చెందిన గోడౌన్‌లో 2020లో కూడా రైడ్ నిర్వహించి సీజ్ చేశామని, ఇప్పుడు అక్రమంగా బయటపడ్డ వాటి శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలకు పంపించనున్నామని చెప్పారు. రైతులకు తీవ్ర నష్టం చేకూరుస్తున్న ఈ ఎరువుల గోడౌన్‌ను సీజ్ చేసి సంబంధిత యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నామని విజిలెన్స్ ఎస్పీ ఈశ్వర్‌రావు తెలిపారు. పురుగు మందులు తయారు చేసేందుకు క్రషర్ మిషన్లో మిక్సింగ్ మిషన్లు, ప్యాకింగ్ మిషన్లు గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. వెంకటేశ్వర్లు కొంతమంది వర్కర్ల నియమించుకొని ఎరువులు, పురుగు మందులు అక్రమంగా తయారుచేసి తన సొంత బ్రాండ్ తో మార్కెట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. పురుగు మందులను ఎంకెపి-00.52.34, ఎన్‌పీకే-28.28.00, ఎంపికె 12.61.00, బోరాన్-20, ఎన్‌పీకే-19.19.19 అనే పేర్లతో తయారు చేస్తున్నట్లు తేలింది.

పేస్ అధ్యాపకుడికి గిన్నిస్ బుక్ రికార్డ్ ఘనత

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమనీటస్ అండ్ సైన్సెస్ విభాగం అధ్యాపకుడు పసుమర్తి బ్రహ్మంకు గిన్నిస్ బుక్ రికార్డు ఘనత లభించినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. వరల్డ్-2023 అనే పుస్తకానికి సంపాదకుడుగా వ్యవహరించిన అధ్యాపకుడు బ్రహ్మం ఈ పుస్తకంలో వైడ్ అవుట్ కమ్స్ ఆన్ రీసెర్చ్ అండ్ లేటెస్ట్ డెవలప్‌మెంట్స్ అంశంలో అనేక విషయాలపై పరిశోధన సమాచారంతో పాటు అనేక రంగాలలో అభివృద్ధిని గురించి వరల్డ్ 2023 పుస్తకంలో సమగ్రంగా వివరించాడన్నారు. దీనికిగాను గిన్నిస్ బుక్ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ చెన్నై అండ్ లండన్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ లిమిటెడ్ లండన్ ఆధ్వర్యంలో అత్యంత థిక్కెస్ట్ పుస్తకంగా తయారు చేయబడినట్లు చెప్పారు. ఒక లక్ష వంద పేజీలతో 19 అడుగులు, 0.34 అంగుళాల మందంతో ఈ బుక్‌ను తయారు చేశారన్నారు. దీనిని పురస్కరించుకొని అధ్యాపకుడు బ్రహ్మం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారిచే గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ప్రదానం చేసి సత్కరించినట్లు శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ ఆర్ వీరాంజనేయులు, ఏఓ ఎం రమణబాబు, ప్రథమ సంవత్సరం విభాగాధిపతి ఎం రవీంద్ర, కళాశాల అధ్యాపక సిబ్బంది, పలువురు అవార్డు గ్రహీత బ్రహ్మంకు అభినందనలు తెలియజేశారు.



అవార్డు గ్రహీత పి బ్రహ్మంను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

టిడిపితోనే అభివృద్ధి: నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-పామూరు: నియోజకవర్గం అభివృద్ధి టిడిపి వల్లనే సాధ్యమవుతుందని టిడిపి జిల్లా నాయకులు నూకసాని బాలాజీ అన్నారు. శుక్రవారం టిడిపి ఆధ్వర్యంలో బోడవాడ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అవినీతి వైసిపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపిందని ఆరోపించారు. అనంతరం బోడవాడ పంచాయతీలో 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. చేరిన వారిలో సర్పంచ్ దాసరి చినమాలకొండయ్య, ఉపసర్పంచ్ రేగలగడ్డ లక్ష్మయ్య, వార్డుమెంబర్లు జీవయ్య, మస్తాన్, బి ప్రసాద్ వారితోపాటు బ్రహ్మయ్యయాదవ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, కోటపాటి జనార్దన్‌లు బోడవాడ గ్రామంలో జెండాను ఎగరవేశారు. ముందుగా నూకసాని బాలాజీకి గజమాలతో ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. అధ్యక్షుడిగా దేశావత్ హరిబాబు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా బాణావత్ హనుమంతు నాయక్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ వెంకటేశ్వర్లు నాయక్, కోశాధికారి డుమ్మావత్ లక్ష్మీనాయక్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రామావత్ వెంకటేశ్వర్లు నాయక్, యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులుగా పాత్లావత్ రాములు నాయక్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ అంజినాయక్, కోశాధికారిగా గోనావత్ ప్రభాకర్ నాయక్, యువజన కమిటీ అధ్యక్షులుగా దేశావత్ రాజునాయక్, ప్రధాన కార్యదర్శిగా రామావత్ పెద్దస్వామి నాయక్, యర్రగొండపాలెం మండల అధ్యక్షులుగా పాత్లావత్ మంత్రూ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నేనావత్ మోతిలాల్ నాయక్, పుల్లలచెరువు మండలం రైతు సంఘం అధ్యక్షుడిగా వడితె బాలు నాయక్, గౌరవాధ్యక్షులుగా బాణావత్ రెడ్డే నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్ నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు సాధించడానికి లంబాడీ బిడ్డలు ఐకమత్యంతో ముందుకు రావాలన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని చీమకుర్తి, పి నాయుడుపాలెం, పల్లామల్లి గ్రామాల పరిధిలో విద్యుత్ పిఎంఐ పనులు జరుగుతున్నందున, శనివారం ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చీమకుర్తి, పి నాయుడుపాలెం, మంచికలపాడు, వై గుడిపాడు, టి గుడిపాడు, బండ్లమూడి గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వర్షాలు కురవక.. సాగు సాగక

(మొదటిపేజీ తరువాయి)

సక్రమంగా పడక పోవడం, పంట కాలువలకు సరిపడా నీరు చేరకపోవడంతో వరిసాగుకు సిద్ధపడాలా.! లేక ఆరుతడి పంటలు వేసుకోవాలా.! అన్న సందిగ్ధంలో రైతులున్నారు. అధికారులు మాత్రం వారాబందీ విధానంలో సాగునీరు విడుదల చేసేందుకు సన్నద్ధం అయ్యారు.

అత్యల్ప వర్షపాతం

జిల్లాలో గడచిన మూడు నెలల్లో ఇంకొల్లు, సంతమాగులూరు, వేటపాలెం, బల్లికురవ, కోరిశపాడు, కారంచేడు, అద్దంకి మండలాల్లో వర్షపాతం కనిష్ట స్థితికి చేరింది. గతంలో ఎన్నడూ లేని రీతిలో అత్యల్ప వర్షపాతం ఈ మండలాల్లో నమోదు అయింది. ఈ మేరకు ఈ ఏడు మండలాల్లో ఖరీఫ్‌లో ఇతర పంటల సాగు నిలిచిపోగా.. వరి కూడా తక్కువ విస్తీర్ణంలోనే సాగయ్యింది. పర్చూరు, మార్టూరు, యద్దనపూడి, జె.పంగులూరు మండలాల్లో కూడా పంటల సాగు ఆశించినంతగా ముందుకు సాగలేదు. అద్దంకి మండలంలో ఖరీఫ్‌లో వరి పంట 936 హెక్టార్లలో సాగు జరగాల్సి ఉండగా 34 హెక్టార్లలోనే సాగు జరిగింది. కారంచేడులో 6775 హెక్టార్లలో వరి సాగుకు గానూ 1940 హెక్టార్లలోనే సాగయింది. బల్లికురవ 937 హెక్టార్లకు గానూ 53 హెక్టార్లలో సాగయ్యింది. వేటపాలెంలో 400 హెక్టార్లకు గానూ 35 హెక్టార్లలో వరి సాగయ్యింది. సంతమాగులూరు మండలంలో 1039 హెక్టార్లకు గానూ 20 హెక్టార్లలో మాత్రమే వరి సాగు చేశారు. మిరప 11047 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా 459 హెక్టార్లలో మాత్రమే సాగయింది. పత్తి 5582 హెక్టార్లకు గాను 773 హెక్టార్లలో సాగయింది. పొగాకు సాగు విషయంలో వాతావరణం అనుకూలించక పోవడంతో రైతులు వేయలేదు. కాగా రేపల్లె, బట్టిప్రోలు ప్రాంతాల్లో సరిపడా వర్షాలు పడడంతో వరిసాగు చేశారు.

పంటలకు అందని నీరు

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో జలవనరుల శాఖ అధికారులు సమావేశం జరిపి కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి పంట సాగు కోసం వార్షిక ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు 67 టిఎంసిల నీరు పంటల సాగు కోసం విడుదలకు ప్రభుత్వం ఆమోదించింది. జూన్‌లోనే మూడు పంటలు సాగు చేసుకోండని చెబుతూ మంత్రి పంట కాలువలకు నీరు విడుదల చేశారు. కానీ ఆ నీటితో మంచినీటి అవసరాలు తీరాయి తప్ప పంటల సాగుకు సరిపడా నీరు లేకపోయింది.

బాపట్ల జిల్లాలో
వర్షపాతం వివరాలు (మిల్లీమీటర్లలో)
(ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు..3 నెలలు)

మండలం	వర్షపాతం	సాధారణ వర్షపాతం
ఇంకొల్లు	163	342.6
సంతమాగులూరు	173.3	309.2
వేటపాలెం	194.8	303.2
బల్లికురవ	189.6	286.5
కోరిశపాడు	203	303.1
కారంచేడు	245.6	354.8
అద్దంకి	230.4	291
పర్చూరు	298.2	352.1
చీరాల	279.6	321.5
మార్టూరు	280.4	312
యద్దనపూడి	319.6	325.2
కర్లపాలెం	356.2	338.2
జె పంగులూరు	291.1	275
కొల్లూరు	481.4	451.3
నగరం	414	382.7
బాపట్ల	376.9	335.3
వేమూరు	491.9	424.4
చినగంజాం	363.4	309.1
అమృతలూరు	459.1	385.9
పిట్టలవానిపాలెం	414.8	348.5
చుండూరు	494.5	399.3
భట్టిప్రోలు	525.4	414.2
చెరుకుపల్లి	454.8	351.9
నిజాంపట్నం	461.6	357.1
రేపల్లె	521.6	395.3

అగ్రహారం చెరువును సాగర్ నీటితో నింపుతాం: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు సమీపంలోని ఎన్ అగ్రహారంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం, స్థానికంగా ఉన్న చెరువును సాగర్ నీటితో నింపుతామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. అగ్రహారం గ్రామంలో స్థానికంగా ఉన్న చెరువు నుంచి ప్రజలకు తాగునీటిని అందిస్తున్నారని, ప్రస్తుతం చెరువులో తగిన స్థాయిలో నీరు లేనందున కొంతమందికి నీరు అందడం లేదని, స్థానిక ప్రజలు కమిషనర్ వెంకటేశ్వంరావు దృష్టికి తీసుకువచ్చారు. చెరువును సాగర్ నీటితో నింపాలని కోరారు. దీంతో కమిషనర్ శుక్రవారం ఎన్ అగ్రహారం గ్రామాన్ని సందర్శించారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం ఒంగోలు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు సాగర్ నీరు వస్తున్నందున, అగ్రహారం చెరువును కూడా సాగర్ నీటితో నింపి స్థానిక ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. చెరువును సాగర్ నీటితో నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.

ఒఎంసి ఇన్‌చార్జి ఇంజినీర్‌గా 'జానీ' నియామకం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థ ఇన్‌చార్జి ఇంజినీర్‌గా పబ్లిక్ హెల్త్ ఎగ్జికూటివ్ ఇంజినీర్ ఎస్‌కె రహంతు జానీని నియమిస్తూ ప్రజారోగ్యశాఖ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ (ఈఎన్‌సి) పి ఆనందరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇంజినీర్‌గా పనిచేస్తున్న కె మాల్యాద్రి గతనెలాఖరుకు స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. దీంతో పబ్లిక్ హెల్త్ ఈఈగా పనిచేస్తున్న రహంతుజానీకి కార్పొరేషన్ ఇన్‌చార్జి ఇంజినీర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో జానీ శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌చార్జి ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లు జానీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల సంక్షేమానికి విశేష కృషి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కలెక్టర్ పి రంజిత్‌బాషా తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా- పీఎం కిసాన్ ఐదో ఏడాది తొలి విడత పెట్టుబడి నిధి, మే నుంచి ఆగస్టు నెల వరకు కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ కార్యక్రమా న్ని తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని రైతులకు స్థానిక స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్



రైతులకు చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ప్రజాప్రతినిధులు

పి రంజిత్ బాషా, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, శాసనమండలి సభ్యులు పోతుల సునీత ద్వారా శుక్రవారం నగదు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు మాసంలో వర్షాలు తక్కువగా ఉన్నందున నీటి వినియోగంలో అశ్రద్ధ వహించవద్దని రైతులకు సూచించారు. సెప్టెంబరు మాసంలో వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ ప్రకటించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ మంతెన దశరథమహారాజు, వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, ఉద్యనవన శాఖ ఏడి జెన్నెమ్మ, ఏపిఎంఐపి పీడీ పివి రమణ, రైతులు పాల్గొన్నారు.

మోటారు సైకిల్, కారు ఢీకొని..
ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


కొండలు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

ఎదురెదురుగా వస్తున్న మోటారు సైకిల్, కారు ఢీకొని ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని బోయల పల్లి మలుపు వద్ద ఉన్న శ్రీకృష్ణ ఐటిఐ కళాశాల సమీపంలో శుక్రవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. బోయలపల్లి గ్రామానికి చెందిన ఐనవోలు కొండలు(33), కొమ్ము మునలయ్య, కొమ్ము కిరణ్‌లు యర్రగొండపాలెంలో పని ముగించుకొని స్వగ్రామమైన బోయల పల్లి వెళ్తున్నారు. అదే సమయంలో మార్కా పురం నుంచి మాచర్ల వెళ్తున్న కారు వేగంగా వచ్చి మోటారు సైకిల్‌ను ఢీ కొట్టింది. దీంతో ఐనవోలు కొండలు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ఉంది. పిల్లలు లేరు. కొమ్ము మునల య్య, కొమ్ము కిరణ్‌లకు తీవ్ర గాయాలయ్యాయి.



వారిని 108 సాయంతో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించి ప్రాథమిక చికిత్స చేశారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బోయలపల్లికి సమీపంలో ఘటన జరగడంతో గ్రామస్తులంతా తండోప తండాలుగా వచ్చారు. కొండలు కుటుంబ సభ్యులను ఓదార్చడానికి ఎవరి తరమూ కాలేదు. ఎస్ఐ జి కోటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అంబులతో దాడి చేసుకున్న అన్నదమ్ములు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల


అంబుల దాడిలో గాయపడిన బాలుడు

పెద్దదోర్నాల మండలంలోని చిన్నారుట్ల చెంచుగూడెంలో గురువారం రాత్రి అన్నదమ్ముల మధ్య ఘర్షణ జరిగింది. అది కాస్తా దాడి వరకు వెళ్లింది. కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగిన ఈ దాడిలో దాసరి పెద్ద ఈరన్న, అంకన్న అనే ఇద్దరు అన్నదమ్ముల్లు ఒకరిపై ఒకరు అంబులతో దాడి చేసుకోగా తమ్ముడు అంకన్నకు తీవ్ర గాయమైంది. అతనికి దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స నిర్వహించి ఒంగోలుకు తరలించారు. కాలికి గాయమైన అన్న పెద్ద ఈరన్న సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఎస్ఐ అంకమరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దరిశి: దరిశి నగర పంచాయతీలోని శివరాజ్‌నగర్‌కు చెందిన రేపూడి ఏసుబాబు(45) అనే వ్యక్తి గురువారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఏసుబాబుకు భార్య, కుమారుడు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. అయితే ఇటీవల తమ పెద్ద కుమార్తె సలోమికి తన భార్య బాలమ్మ ఇష్టంలేని పెళ్లి చేయడంతో పాటు బంధువులను కూడా ఎవరినీ పిలువలేదు. తనతో మాట్లాడకుండా మోటుపల్లిలోని పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. దీంతో మనస్తాపం చెందిన ఏసుబాబు ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి-పిసిపల్లి: మండలంలోని పెదఇర్లపాడులో అద్దంకి వరలక్ష్మి అనే మహిళను దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె మాధవరావు శుక్రవారం తెలిపారు. లెక్కల రమణారెడ్డి మరికొందరు భూ వివాదం విషయంలో వరలక్ష్మిని తిట్టి బెదిరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అయ్యన్నపాత్రుడు అరెస్టు అక్రమం

ప్రజాశక్తి-పొదిలి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపై కృష్ణా జిల్లా పోలీసులు కేసు నమోదుచేసి విశాఖపట్నం విమానాశ్రయంలో అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు యువగళం సారథి నారా లోకేష్ బాబు, తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులపై వైసిపి నాయకులు పేర్ని నాని, వల్లభనేని వంశీ, కొడాలి నాని, అంబటి రాంబాబు, ఆర్‌కే రోజా చేసిన, చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై కేసులు ఉండవా అని పోలీసు అధికారులను రసూల్ ప్రశ్నించారు. పోలీసు అధికారులు అందరినీ ఒకేలా చూడాలని, మనిషికో న్యాయం మంచిదికాదని అన్నారు. వైసిపికి అధికారం శాశ్వతం కాదని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, ఏస్థాయి అధికారి కూడా తప్పు చేయకుండా చూసుకోవాలని హితవు పలికారు. బీసీ కులానికి సంబంధించిన నాయకులు అంటే వైసిపికి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చులకన భావం ఎందుకో సమాధానం చెప్పాలని రసూల్ డిమాండ్ చేశారు.

రెండోరోజూ లభించని చిన్నారి ఆచూకీ

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

అర్ధరాత్రి అపహరణకు గురైన చిన్నారి మైలారి సాత్విక్ సలోమ్ ఆచూకీ రెండో రోజు కూడా లభ్యం కాలేదు. మండలంలోని చింతలపాలెం ఎస్సీ కాలనీకి చెందిన సామేలు, కెజియ దంపతుల కుమారుడు మైలారి సాత్విక్ సలోమ్‌ను బుధవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు వెళ్లిన విషయం విదితమే. చిన్నారి ఆచూకీ కోసం జిల్లాలోని పోలీస్ యంత్రాంగం విస్తృతంగా గాలింపు చర్యలు, విచారణలు చేసినప్పటికీ వారి కృషికి ఫలితం లభించలేదు. ఒంగోలు క్రైమ్ ఎఎస్‌పి శ్రీధర్‌బాబు, కనిగిరి డిఎస్‌పి రామరాజు పర్యవేక్షణలో పామూరు, కనిగిరి, పొదిలి, త్రిపురాంతకం సిఐలు కే శ్రీనివాసరావు, శివరామ కృష్ణారెడ్డి, రాఘవేంద్రరావు, పాపారావు, సిఎస్‌పురం, పామూరు, వెలిగండ్ల, గిద్దలూరు ఎస్ఐలు పి అనిల్ కుమార్, సురేష్ యాదవ్, మహేష్ కుమార్‌లు బృందాలుగా ఏర్పడి చింతలపాలెం పరిసర గ్రామాలలో గాలింపు చర్యలు చేపట్టారు. చింతలపాలెం ఎస్సీ కాలనీలో ప్రజలను విచారించారు. అయినా చిన్నారి ఆచూకీ లభ్యం కాకపోవడంతో బాబు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

వైపాలెం మార్కెట్ యార్డు అభివృద్ధికి..
రూ.1.52 కోట్ల నిధులు మంజూరు: మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.1.52 కోట్ల నిధులు మంజూరైనట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం తెలిపారు. యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డులో వెయ్యి మీటర్ల సామర్థ్యం కలిగిన గోడౌన్ నిర్మాణానికి రూ.68 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మార్కెట్ యార్డులో ఓపెన్ ప్లాట్ ఫాం నిర్మాణానికి రూ.24 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. వీటితో పాటు మార్కెట్ యార్డు ప్రాంగణంలో వేలం వేదిక నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ మూడు పనులకు పరిపాలనా అనుమతులు సైతం వచ్చినట్లు చెప్పారు. వెంటనే పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు మంత్రి సురేష్ తెలిపారు.

ఎల్ఐసిలో పాలసీదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-పొదిలి: భారతీయ జీవిత బీమా సంస్థ పాలసీదారులకు మెరుగైన సేవలందిస్తూ ముందుకు సాగుతోందని స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ విఎస్ఎన్ సాహూ అన్నారు. శుక్రవారం స్థానిక శాటిలైట్ బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాలసీదారునికి మెరుగైన సేవలు అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత ముందడుగు వేస్తుందని ప్రశంసించారు. దేశంలో అగ్రగామిగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్న ఎల్ఐసికి ఏజెంట్లు మూలస్తంభాలని వారిని అభినందించారు. బ్రాంచ్ మేనేజర్ వెంకటస్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పాలసీదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ ఉత్సవాలను వారం రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఏవో సుబ్బారావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అభివృద్ధి అధికారులు పి సుబ్రహ్మణ్యం, పి చిరంజీవి, కందుల రవి, ఎస్‌బిఐ అకౌంటెంట్ తాతపూడి ప్రదీప్, ఏజెంట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి మండలం రాజుపాలెం గ్రామంలో హత్యకు గురైన కంచర్ల శ్రీను కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 3 లక్షల రూపాయల చెక్కును వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీటితోనే ఆరోగ్యం: ఎంపి

ప్రజాశక్తి-టంగుటూరు: స్వచ్ఛమైన తాగునీటితోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని అనంతరం పంచాయతీ తేటుపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. అనంతవరం సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు, వైసీపీ కన్వీనర్ ఉప్పలపాటి సుబ్బరాజు, ఎంపిటిసి కసుకుర్తి కోటేశ్వరరావు, మర్రి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసుల విచారణ వేగవంతం: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిందితులు చట్టం నుంచి తప్పించుకోకుండా సమర్ధవంతంగా కోర్టు ట్రయల్ మానిటరింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మిస్సింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలని అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో 2022 సంవత్సరంలో నమోదై ఇంకా విచారణ దశలో వున్న మిస్సింగ్ కేసుల గురించి, ఈ నెల 9న జరగనున్న మెగా లోక్ అదాలత్‌లో రాజీ చేయదగ్గ కేసుల గురించి, మహిళలపై జరిగిన నేరాలలో నిందితులకు శిక్షలు పడేవిధంగా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి మహేష్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్‌పిలు టి వెంకటేశ్వర్లు, ఎస్ ప్రసాద్‌రావు, టి మురళీకృష్ణ, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి బాల మురళీకృష్ణ పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం, ఇతర కారణాలతో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చునని, తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి మహేష్, ఏఓ ఎంఎఫ్ రహమాన్, ఏఆర్ డిఎస్‌పి ఎండిహెచ్ ప్రేమ్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

ప్రజాపోరాటంతోనే సమస్యల పరిష్కారం

సంతకాలు సేకరణలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం మండలంలోని బేతపూడిలో విద్యుత్ బిల్లులు దగ్ధం చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇష్టానుసారంగా పెంచేస్తున్న విద్యుత్ చార్జీలు, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. వీటిపై ప్రజా పోరాటం చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వాలపై ప్రజలు సమరభేరి మోగించాలని అన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయ కార్యదర్శికి అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, భోగిరెడ్డి దినేష్, సుభాషిని, సాహెబ్ రెడ్డి, సుభాని, వెదుళ్ళపల్లి, బేతపూడి సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

అమృతలూరు : ఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 4వరకు అధికధరలకు నిరసనగా సిపిఎం సమరభేరీ జయప్రదం చేయాలని సిపిఎం వేమూరు కార్యదర్శి బి అగస్టిన్ కోరారు. కూచిపూడి సచివాలయం కార్యదర్శి ఎం ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజు, చావలి రమేష్, కె శాంసన్, అశోక్ పాల్గొన్నారు.

అద్దంకి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకం విధానాలను నిరసిస్తూ సిపిఎం సమరబేరి కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని కాకానిపాలెం వార్డ్ సచివాలయంలో సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇజ్రాయిల్, తన్నీరు రాజు, బి విజయ్ కుమార్ పాల్గొన్నారు.



విద్యుత్ బిల్లులు దగ్ధం చేస్తున్న గంగయ్య



చీరాలలో సచివాలయం వద్ద సిపిఎం నిరసన

భట్టిప్రోలు : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరి కార్యక్రమంలో భాగంగా అన్ని సచివాలయాలలో వినతి పత్రం అందజేశారు. శనివారం విద్యుత్ బిల్లులు దగ్ధం చేయనున్నట్లు సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ తెలిపారు. సిపిఎం నాయకులు బి నాగమల్లేశ్వ రరావు, పి అరోను, టి బసవయ్య, దీపాల సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చుండూరు : ప్రజాసమస్యలపై సిపిఎం సమరభేరీని జయప్రదం చేయాలని సిపిఎం వేమూరు కార్యదర్శి బి అగస్టిన్ కోరారు. చుండూరు మండలం పెదగాదెలవర్రు సచివాలయం కార్యదర్శి కుర్రి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందిజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కె శ్రీమన్నారాయణ, కంఠంనేని హనుమంతరావు, పి నాగరాజు, టి నరసింహారావు, రావూరి ఐజాక్ పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాల్లో కలిసి రావాలని సిపిఎం నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, బత్తుల హనుమంతరావు కోరారు. మండలంలోని మార్టూరు, కోలలపూడి, వలపర్ల సచివాలయల ముందు నిరసన చేపట్టారు. కార్యదర్శులకు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మార్టూరు కార్యదర్శి ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, సిపిఎం వలపర్ల కార్యదర్శి షేక్ గఫూర్, అహ్మద్ షరీఫ్, టి సుధాకర్ మొగల్ ఇబ్రహీం, లంకేశ్వరరావు పాల్గొన్నారు.

కొల్లూరు : అధిక ధరలు, కరెంటు బిల్లులు, నిరుద్యోగ సమస్యలపై సిపిఎం సమరభేరీలో భాగముగా మండలంలోని జువ్వలపాలెం, కిష్కిందపాలెం సచివాలయాల వద్ద టి కృష్ణమోహన్ కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రం ఇచ్చారు. ఈపూరు, చిలుమూరు సచివాలయం కార్యదర్శులకు సిపిఎం నాయకులు బి సుబ్బారావు సచివాలయం కార్యదర్శులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, మండవ నాగేశ్వరరావు, వంశీ పోతురాజు, భిక్షాలు, చిట్టిబాబు పాల్గొన్నారు.

బాపట్ల : సిపిఎం చేపట్టిన సమరభేరిలో భాగంగా శుక్రవారం మండలంలోని కుక్కలవారిపాలెంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వై భాస్కర రావు, కె నాగేశ్వరరావు, ముసలారెడ్డి, ఏడుకొండల రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పర్చూరు : ప్రజాసమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్చూరు ఇందిరా కాలనీ, నాగులపాలెం సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సిహెచ్ మజుందర్, పర్చూరు నాయకులు ఎం డేవిడ్, బి చిన్నదాసు పాల్గొన్నారు.

వేటపాలెం, చిన్నగంజాం : పెంచిన నిత్యవసర ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి ప్రతాప్ కుమార్, జీవి రాంప్రసాదరెడ్డి, డి రాఘవులు, జి యాకోబ్ పాల్గొన్నారు.

చీరాల : విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని కోరుతూ సీపీఎం అధ్వర్యంలో పట్టణంలోని 25, 31, 32వార్డు సచివాలయలు వద్ద ధర్నాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబురావు, నాయకులు ఎం వసంతరావు, లింగం జయారాజు, జి సుధాకర్, ఎం సత్యమూర్తి, భగవాన్ దాస్, చెల్లి సురేంద్ర, కె ఆనంద్, వెంకటేశ్వర్లు, కె రాజలు పాల్గొన్నారు.

రేపల్లె : సీపీఎం సమారబేరి కార్యక్రమాల్లో భాగంగా 22, 24వార్డు సచివాలయంలో సిపిఎం నాయకులు వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఓల్డ్ టౌన్ మార్కెట్ దగ్గర ఉన్న సచివాలయం వద్ద రోడ్డు మీద విద్యుత్ బిల్లులు తగలబెట్టి నిరసన తెలిపారు. నిరసనలో సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కె ఆశ్విరాధం, వై కిషోర్, కె రమేష్, వై నవీన్, ఎం వెంకటేశ్వరరావు, జాన్ వెస్లీ, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రొ.వీరనారాయణ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

నాగాలాండ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ 'బత్తుల'కు ఘన సన్మానం

ప్రజాశక్తి - పంగులూరు

నాగాలాండ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గ్రామానికి చెందిన బత్తుల వీరనారాయణ ఉద్యోగ విరమణ సభ గురువారం కోహిమా పట్టణలోని నాగాలాండ్ యూనివర్సిటీలో ఘనంగా జరిగింది. యూనివర్సిటీ సిబ్బంది వీరనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పట్నాయక్ మాట్లాడుతూ వీరనారాయణ చేసిన సేవలను కొనియాడారు. వీరనారాయణ పంగులూరులోని జెడ్‌పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి. ఆంధ్ర యూనివర్సిటీలో భూగర్భ శాస్త్రంలో ఎమ్మెస్సీ, పీహెచ్డీ పూర్తి చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రధాన నిక్షేపాలపై పరిశోధన చేసినందుకు ఆంధ్ర యూనివర్సిటీ 1987లో డాక్టరేట్ ప్రధానం చేసింది. భారత ప్రభుత్వ నిధులతో ష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఖనిజ నిక్షేపాల గురించి పరిశోధనలు చేశారు. 50 పరిశోధన పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జనరల్స్ లో ప్రచురించబడ్డాయి. ఈ పరిశోధనల ఫలితంగా యువ శాస్త్రవేత్తగా గుర్తించబడ్డారు. పరిశోధన నిమిత్తం వివిధ యూనివర్సిటీలతో పాటు అమెరికా, జపాన్ దేశాల్లో పర్యటించి పరిశోధనలు చేసి పత్రాలు సమర్పించారు. 1997లో నాగాలాండ్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరారు. 26సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించిన బత్తుల వీరనారాయణ గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కో-వైస్ ఛాన్సలర్ థామస్, జిటి డాంగ్, డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ సంతోషి, టీచర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది, రిసెర్చ్ స్కాలర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న వర్రె రంజిత్ కుమార్


వర్రె రంజిత్ కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం గ్రామానికి చెందిన వర్రె రంజిత్ కుమార్ ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకుని ఉన్నత చదువులు చదివి లెక్చరర్‌గా పని చేస్తున్నారు. క్రీస్తుపూర్వం 10వ శతాబ్దానికి చెందిన రాక్షస గుళ్ళు సంస్కృతిపై చేసిన పరిశోధనలకు గురువారం నాగార్జున యూనివర్సిటీ విసీ రాజశేఖర్ చేతుల మీదగా గవర్నర్ పాల్గొన్న సభలో రంజిత్ కుమార్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. తోకలవానిపాలెం పంచాయతీ ప్రెసిడెంట్ టి కృష్ణమోహన్ వర్రె రంజిత్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామ యువతకు ఆదర్శంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సౌజన్య

ప్రజాశక్తి - బాపట్ల



యాతం సౌజన్య

బాపట్లకు చెందిన ఉపాధ్యాయిని యాతం సౌజన్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది. మండలంలోని వృక్షం నగర్ ఎంపీపీ పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఆమె ఈనెల ఐదున గురుపూజోత్సవం సందర్భంగా అవార్డు అందుకుంటారు. గతంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రెండు సార్లు ఎంపికయ్యారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు



ఎస్ఎఫ్ఐ నూతన కమిటీతో మనోజ్

ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని 12మంది సభ్యులతో శుక్రవారం ఎంపిక చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్‌కె మొహిద్దీన్, కె జగదీష్ ఎంపికైనట్లు బాపట్ల జిల్లా అధ్యక్షులు పి మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ ఎంతో చారిత్రాత్మక భట్టిప్రోలులో ప్రభుత్వ పాఠశాల, కాళశాల లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఉన్న ఎయిడెడ్ జూనియ ర్, డిగ్రీ కళాశాలలు మూతపడ్డాయని తెలిపారు. దీంతో పేద విద్యార్థులకు ప్రభుత్వ చదువు దూరమైందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. సభ్యులుగా సంజీవ్, కృష్ణ, మనోహర్, శ్రీనివాస్సత్య, అజయ్ ఎంపికయ్యారు.

సెయింట్ ఆన్స్ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం



రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

స్థానిక సెయింట్ ఆన్స ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణ తెలిపారు. ఈ రక్త దాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు ప్రారంభించారు. రక్తదానం చేసిన వారు ప్రాణ దాతలతో సమానమని అన్నారు. 100మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో చీరాల ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జి డాక్టర్ రాజాసెలవెన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి జ్యోతి స్వరూప్ పాల్గొన్నారు.

మహిళల రుణాల సమస్య పరిష్కరించాలి

ఎంపి మోపిదేవికి వినతి

ప్రజాశక్తి - రేపల్లె



ఎంపి మోపిదేవికి వినతి పత్రం ఇస్తున్న బాధితులు

డ్వాక్రాలో మారు పేర్లతో మెప్మా సిబ్బంది అక్రమంగా రుణాలు తీసుకొని మోసం చేశారని, సమస్య పరిష్కారం చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఐద్వ, సీపీఎం ఆధ్వర్యంలో మోసపోయినా పొదుపు సంఘాల మహిళలు ఎంపీ మోపిదేవి వెంకటరమణరావును ఇంటి వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. మహిళలు సమస్యపై ఎంపీ స్పందించారు. మెప్మా పిడి, రేపల్లె మున్సిపల్ కమినర్‌లను సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలా ల్ మాట్లాడుతు పట్టణంలో మెప్మా ఆర్పీ, సిబ్బంది పేద మహిళలని టార్గెట్ చేసి అక్రమ గ్రూపులు ఏర్పాటు చేసి దొంగలోన్లు తీసుకుని మహిళల్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపి దృష్టికి తెచ్చారు, పేద మహిళల పేర్లతో రుణాలు తీసుకున్నారని రాతపూర్వకంగా రేపల్లె మెప్మా సిబ్బందికి ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. మోపిదేవిని జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వ పట్టణ అధ్యక్షురాలు షేక్ జహీద్, కార్యదర్శి షేక్ ఆశ, గౌరవాధ్యక్షురాలు ఆర్ నాగమణి, డ్వాక్రా మహిళలు గౌసే, భూలక్ష్మి, షబానా, సుల్తానా, సిపిఎం నాయకులు కె ఆశ్విరాథం పాల్గొన్నారు. **రేపల్లె :** స్థానిక మెప్మా సిబ్బంది వల్ల మోసపోయన పొదుపు సంఘాల మహిళలకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగకు, మున్సిపల్ కమిషనర్ బి విజయసారథికి ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు వినతి పత్రం అందజేశారు.

ఎంపీడీవో కృష్ణకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

బల్లికురవ, సంతమాగులూరు మండలాల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ కృష్ణకు డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా పదోన్నత లభించింది. పదోన్నతి కల్పిస్తూ శుక్రవారం ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే పోస్టింగ్ ఉత్తర్వులు అందుతాయని ఎంపిడిఒ తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.



ఎంపిడిఒ సిహెచ్ కృష్ణ

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ...

సచివాలయాల వద్ద నిరసన

సిపిఎం ఆధ్వర్యంలో కరెంటు బిల్లులు దహనం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

విద్యుత్ ఛార్జీలు తగ్గించి, ట్రూఆఫ్ చార్జీలు రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నగరంలోని 22 సచివాలయాల వద్ద శుక్రవారం ధర్నాలు, నిరసన చేపట్టారు. 48వ డివిజన్ సచివాలయం వద్ద విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా కరెంటు బిల్లులను దహనం చేశారు. ఈసందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరెంటును ప్రయివేటు సంస్థలు, బహుళజాతి కంపెనీలకు అప్పగించి వాటి నష్టాలను ప్రజలపై మోపి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఆదానీ సంస్థతో జగన్ ప్రభుత్వం కరెంటు ఒప్పందాలను చేసుకుందన్నారు. దీని వలన ప్రజలపై విద్యుత్ భారాలు పడుతున్నాయని చెప్పారు. ట్రూఆఫ్ చార్జీలు, కంపెనీ నష్టాలను ప్రజలపై మోపకుండా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీలను తగ్గించకపోతే భవిష్యత్తులో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. శ్రీనివాసమహల్ జోన్ సచివాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్‌డి. హుస్సేన్, అత్తింటి శ్రీనివాసులు, శ్రీరామ శ్రీనివాసులు, టి. మహేష్, కొమ్ము శ్యామ్, కొర్నెపాటి శ్రీనివాసులు, శాఖా కార్యదర్శులు జి.ఆదిలక్ష్మి, వి.మాలకొండయ్య, జి.బీష్మాచారి, కె. బాలకృష్ణ, పి.రామకృష్ణ, మారెళ్ల సుబ్బారావు, పి. నరసింహారావు, ప్రసాదు, వంశీ, డి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. **పామూరు** : కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాభేరిలో భాగంగా పామూరు-1 సచివాలయం వద్ద విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ములపాటి మాల్యాద్రి, నాయకులు షేక్ అల్లాభక్షు, సిం సాహెబ్, సయ్యద్ గౌస్ బాషా, సిహెచ్.వెంకటేశ్వర్లు, జి. భానుమతి, షేక్ ఖాదర్ నిషా, షేక్ మదర్‌బీ, ఖాజాబి, నాయబా పాల్గొన్నారు. **వెలిగండ్ల** : విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామగోపాలపురం సచివాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ పంచాయతీ సెక్రటరీ విజయభాస్కర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాయల మాలకొండయ్య, కండే బాలకష్ణ, మాసిపోగు రాజు పాల్గొన్నారు. **కంభంరూరల్** : విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాలు ధరలు తగ్గించాలని కోరుతూ కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరించారు. అనంతరం విద్యుత్ బిల్లులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. కందులాపురం-2 సచివాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు తోట తిరుపతరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, రోశయ్య , షేక్ ఖాజావలి, కమిటీ సభ్యులు, షేక్ మహబూబ్ బాషా, బాషా, ఎన్. అచ్చయ్య, ఉమయ్య, సంజీవయ్య, పలకరిక్షా యూనియన్ నాయకులు, సురేష్, శ్రీను, వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ నాయకులు, పెద్దన్న, శ్రీను, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎంఎస్. బేగ్, అవాజ్ మండల కమిటీ నాయకుడు అస్లాంబేగ్ పాల్గొన్నారు. **కనిగిరి :** ప్రజా వ్యతిరేక విధానాలను అలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల వద్ద విద్యుత్ బిల్లులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు నరేంద్ర, ప్రసన్న , వలి ,ఎలేషమ్మ రత్తమ్మ, ఏడుకొండలు, చెన్నకేశవులు లాల్‌బి .వెంకటరెడ్డి , మాలకొండ రెడ్డి, శాంతకుమారి పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** ప్రజా సమస్యలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలని సిపిఎం నాయకులు తిరుపతి రెడ్డి కోరారు. నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలను నిరసిస్తూ సచివాలయాల వద్ద విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కరిముల్లా, గుర్రం లక్ష్మయ్య, షేక్ నాయబ్ రసూల్, తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, నాయబ్ రసూల్, రత్నారెడ్డి, నర్సారెడ్డి, తులసిరావు, ఓబుల్ రెడ్డి,ఏసురత్నం, నారయ్య, యేసయ్య పాల్గొన్నారు. **కొండపి :** విద్యుత్ బిల్లులను తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెరిదేపి, గోగినేనివారిపాలెం గ్రామ సచివాలయాల్లో వినతి పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కెజి.మస్తాన్, మండల కమిటీ సభ్యులు అంగలకుర్తి బ్రమ్మయ్య, గడ్డం వందనం, పారబత్తిన శ్రీనివాసరావు, పుట్టా సుబ్బులు, రాయపనేని సుబ్బారావు, అంగలకుర్తి రాజు, అంగలకుర్తి మునేంద్ర పాల్గొన్నారు.



ఒంగోలులో విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సమం భేరి జాతా నిర్వహిస్తున్నారు. సమర భేరి జాతాకు సంబంధించిన వాల్‌పోస్టర్ ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగులకు పీకి ఇంటింటికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డికెఎం. రఫీ, పి.రూబెన్, కాశయ్య, షేక్ నన్నెసా, షేక్ మహబుబాషా, జాకీర్, రవి పాల్గొన్నారు. **దర్శి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సందు వెంకటేశ్వరరావు, కెవి. పిచ్చయ్య, ఉప్పునారాయణ పాల్గొన్నారు. **మద్దిపాడు :** ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. రఘురాం తెలిపారు. అధిక ధరలు, నిరుద్యోగం, అధిక విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా చేపట్టిన సమర భేరి జాతా మండల పరిధిలోని లింగంగుంట, ఏడుగుండ్లపాడు, ఇనమన మెల్లూరు, నందిపాడు, బసవన్నపాలెం, సీతారామపురం, మద్దిపాడు, ఘడియాపుడి, వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం, దొడ్డవరం, అన్నంగి, గుండ్లపల్లి గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా రఘురాం మాట్లాడుతూ గుండ్లకమ్మ గేటు కొట్టకపోయి నీరంతా సముద్రం పాలు అవుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంక సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, వి.బాలకోటయ్య, నియోజకవర్గ కమిటీ నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల వెంకటేశ్వర్లు, పల్లాపల్లి ఆంజనేయులు, పొత్తూరు సురేష్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు


నిరసన తెలుపుతున్న నీటి ట్యాంకర్ల యజమానులు

'నీటి' బిల్లుల కోసం నిరసన

నీటి సరఫరా నిలిపి వేయాలని తీర్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో నీటిని సరఫరా చేసిన ట్యాంకర్ల యజమానులకు బిల్లులు రాకపోవడంతో వారు తలలు పట్టుకుంటున్నారు. డీజిల్ ఖర్చులు, డ్రైవర్ జీతం, నీళ్ల కొనుగోలు వీటన్నిటికీ అప్పులు చేసి నీరు సరఫరా చేస్తున్నట్లు వారు వాపోతున్నారు. అధికారులు బిల్లుల విషయంలో గడువులపై గడువులు విధిస్తూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక స్థానిక పంచాయతీ రాజ్ కార్యాలయం ఆవరణలో నీటి ట్యాంకర్ కాంట్రాక్టర్లు, అధికార పార్టీ సర్పంచులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో సుమారు 75 గ్రామాల్లో 2020 నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని ససరఫరా చేస్తున్నారు. అందుకు గానూ ఒక్కొక్కరికి రూ. మూడు లక్షల నుంచి రూ. 10 లక్షల దాకా రావాల్సి ఉంది. నియోజకవర్గం మొత్తం మీద రూ. 96కోట్లు నీళ్ళ బిల్లులు పేరుకుపోయాయి. ఇటీవల మంత్రి సురేష్ నియోజకవర్గ బిల్లుల సమస్యను జగన్మోహన్‌రెడ్డికి సమస్యను వివరించి బిల్లులు మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారంలోపు నీటి బిల్లులు చెల్లిస్తామని చెప్పడంతో తిరిగి నీళ్ల తోలకం దారుల్లో కొత్త ఆశలు రేగాయి. గడువు ముగిసి పది రోజులైనా బిల్లులు మంజూరు కాలేదు. సోమవారం నుంచి అన్ని గ్రామాల్లో నీళ్ల తోలకం నిలిపి వేయాలని తీర్మానించారు.


శిద్ధా సుధీర్‌కు అభినందనలు తెలుపుతున్న మణికంఠ

శిద్ధా సుధీర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కురిచేడు

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యుడిగా ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన శిద్ధా సుధీర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. అందులో భాగంగా స్థానిక వైసిపి యువ నాయకుడు చందోలు మణికంఠ శిద్ధా సుధీర్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా గురువారం తిరుమలలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో తనిఖీ


ప్రజాశక్తి-దర్శి

ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని మార్కాపురం డిప్యూటీ డిఇఒ మహేశ్వరరావు తెలిపారు. స్థానిక కస్తూరిబా, ఆదర్శ పాఠశాలలను డిప్యూటీ డిఇఒ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విధులు సక్రమంగా హాజరై పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ హసీనాబాను, కెజిబివి ప్రిన్సిపల్ అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- మద్దిపాడు

కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరుతూ ఈనెల 5న తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహిస్తున్నట్లు గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి తెలిపారు. ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని రైతులందరూ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం వైస్ ప్రెసిడెంట్ తుట్టెంపూడి వెంకట శేషయ్య, జాయింట్ సెక్రటరీ రావి ఉమామహేశ్వరరావు, నాయకులు పోకూరి వెంకటేశ్వర్లు, చెరుకూరి వాసు, నాగండ్ల వెంకటేశ్వర్లు, రావూరి వెంకటరావు, రావి వెంకటరావు పాల్గొన్నారు.


నూతన వధువును ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని చిన్నారి కట్ల గ్రామంలో ఏలూరు రమణారెడ్డి కుమార్తె అలేఖ్య వివాహ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డిలు, ఎంపిపి మోరబోయిన మురళీకష్ణ, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, వెలుగొండ ఆలయ మాజీ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డిరెడ్డి, నాయకులు ఉడుముల గురువారెడ్డి, పునుగోటి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

మద్దిపాడు- మద్దిపాడు

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ 52వ జన్మదినం సందర్భంగా మద్దిపాడులోని గల జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రమణ్యం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు ఉపాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బిఎల్‌ఒలతో సమీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ తహశీల్దారు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ప్రత్యేక అధికారి, సబ్‌కలెక్టర్ నారథముని ఆధ్వర్యంలో బిఎల్‌ఒలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్లు చేర్పులు-మార్పులుపై సమీక్షించారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఓటర్ల పక్రియ గురించి ఇప్పటి వరకూ బిఎల్‌ఒల పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల ప్రక్రియలో ఇంటింటి సర్వే జరిగిన తీరు బిఎల్‌ఒలు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్.ఉష, డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-దర్శి

భారతీయ జీవిత బీమా సంస్థ దేశానికే వెన్నుముక లాంటిదని ప్రపంచంలో విస్తృతమైన సేవలు అందిస్తుందని స్థానిక ఎల్ఐసి బ్రాంచి మేనేజరు మహదేవయ్య తెలిపారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవయ్య మాట్లాడుతూ 1956 సెప్టెంబరు 1న జీవిత భీమా సంస్థ ఆవిర్భవించినట్లు తెలిపారు. అనంరతం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి అధికారి జగన్మోహన్‌రావు, ఎఒ సుబ్రమణ్యం, ఏజంట్లు పాల్గొన్నారు.

ఓట్ల నమోదు పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఓట్లు తొలగింపు, డబల్ ఎంట్రీలు, మృతుల ఓట్ల వివరాలను ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. డబల్ ఎంట్రీలు ,తొలగింపు గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోతహశీల్దారు రమణారావు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా మౌలాలి

ప్రజాశక్తి-తర్లుపాడు



మండల పరిధిలోని కలుజూలపాడు పంచాయతీ లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా పనిచేస్తున్న షేక్ మౌలాలి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యాడు. 1996లో ఉపాధ్యాయ వత్తి చేపట్టిన మౌలాలి తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో పిల్లలు, తల్లిదండ్రులకు విద్యపట్ల చైతన్యం కల్పించారు. బడి ఈడు పిల్లలను నూరు శాతం పాఠశాలలో చేర్పించేందుకు కషి చేశారు. నో కాస్ట్ బోధన పరికరం తయారు చేసి ప్లేవే పద్ధతి ద్వారా విద్యా బోధన అందిస్తున్నాడు. ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎంపికైన మౌలాలికి పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కంభం రూరల్



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్కిల్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. గతంలో యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. ఆ కష్టాలను సిఎం జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో చూసి, ఆలకించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భావించారన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో స్కిల్ హబ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గానికి కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసి, గత ఏడాది మెగా జాబ్ మేళా ద్వారా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. స్కిల్ హబ్‌లో శిక్షణ పొందిన మొదటి బ్యాచ్ ఈ పాటికే ఉద్యోగాలు పొందడం గర్వకారణమన్నారు. ప్రస్తుత జాబ్ మేళా కు 11 కంపెనీలు, సంస్థలు ఉద్యోగ, ఉపాధి కల్పనకు ముందుకొచ్చాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో సుమారు వెయ్యి మంది యువతీ, యువకులు ఉద్యోగాలు పొందే అవకాశం లభించిందన్నారు. స్కిల్ హబ్‌లో శిక్షణను విజవంతంగా పూర్తి చేసిన రెండవ బ్యాచ్ అభ్యర్థులకు ఎమ్మెల్యే రాంబాబు ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవెలప్ మెంట్ అధికారులు, జిల్లా ఉపాధి కల్పనాధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు మానుకోవాలి

వైసిపి నాయకులకు టిడిపి మైనార్టీ నాయకుల హితువు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు, ముస్లిం నాయకులపై వైసిపి మైనార్టీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని టిడిపి మైనార్టీ సెల్ నగర నాయకులు హితవు పలికారు. దామచర్లపై ఆరోపణలు నిరూపించలేకపోతే రాజీనామా చేస్తారా అంటూ సవాల్ విసిరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి మైనారిటీ సెల్ నగర నాయకులు పఠాన్ జాకీర్ ఖాన్ మాట్లాడారు. వైసిపి మైనార్టీ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు రుజువు చేస్తే తాము శాశ్వతంగా టిడిపి పదవుల నుంచి తప్పుకుంటామన్నారు. నిరూపించలేకపోతే వైసిపికి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు. తమ నాయకుడు జనార్దన్ రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలను అనవసరంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చ రించారు. ఈ సమావేశం లో షేక్ అల్లాభక్షు, షేక్ కరీముల్లా, నాయబ్ రసూల్, షేక్ సిద్ధిక్, సుల్తాన్ బాషా, షేక్ సిలార్, షేక్ నూర్, షేక్ మౌలాలి పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్




గడప గడపకూలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు ఎమ్మెల్యే కెపి. నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బొందలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యముంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి మంత్రి సురేష్ అభినందనలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



దారా నవీనాను అభినందిస్తున్న మం త్రి సురేష్

మండల పరిధిలోని రాయవరం సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న దారా నవీనా విదేశీ విద్యాదీవెన పథకానికి ఎంపికైంది. అందులో భాగంగా స్థానిక తర్లుపాడు రోడ్డులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విదేశీ విద్యా దీవెన పథకాన్ని ఎంపికైన నవీనా ను శుక్రవారం అభినధించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో ఐదుగురు విద్యార్థులు విద్యాదీనెన పథకం ద్వారా విదేశీ విద్యకు ఎంపికైనట్లు తెలిపారు. అందులో రాయవరం గురుకుల కళాశాల విద్యార్థిని ఉండటం మన ప్రాంత అదృష్టమన్నారు. అనంతరం నవీనాను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె. నాగార్జునరెడ్డి, రాయవరం సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల ప్రిన్సిపిల్ ఆశాలత, ఉపాధ్యాయులు కాశి అన్నపూర్ణ, సుచరిత, రంగయ్య పెద్దారవీడు మండల వైసిపి కన్వీనర్ కష్ణారెడ్డి, సుంకేసుల సర్పంచి గుడ్డే పోగు రమేష్ పాల్గొన్నారు.

చంద్రబాబుతో మహిళలకు భరోసా

ప్రజాశక్తి-కొండపి

చంద్రబాబుతోనే రాష్ట్రంలోని మహిళలకు భరోసా, భద్రత ఉంటుంద టిడిపి కొండపి నియోజకవర్గ పరిశీలకులు స్వాములు, మండల మహిళా అద్యక్షులు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి తెలిపారు. మండలంలోని పెట్లూరు గ్రామంలో మహిళలకు భవిష్యత్తు గ్యారంటీ, మహాశక్తి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెట్లూరు సర్పంచి ఆరెతోటి ఝాన్సీరాణి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు కొత్త మంగమ్మ, మాజీ ఎంపిపి దేపూరి రత్తమ్మ, నరసారెడ్డి, వసంతరావు, దామా మురళి, గుంపనేని రామూర్తి నాయుడు, కందిమళ్ల లక్ష్మినారాయణ, గ్రామ ఉపసర్పంచి మూలె రామారావు, వేముల శ్రీను, ఆంజనేయులు, ఈదర కిరణ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

పల్లె నుంచి పట్టణాల వరకూ తన యొక్క ఆట, పాటలతో ప్రజలను విస్తతంగా చైతన్య పరచిన సాంస్కతిక దళపతి గద్దర్ సంస్మరణ సభ ఒంగోలులోని ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో శనివారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా టంగుటూరులో విరసం నాయకులు గద్దర్ సంస్మరణ సభ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత రైట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు బాబు మాట్లాడుతూ తుపాకీ బుల్లెట్ తో సాధ్యం కాని పనిని బ్యాలెట్ ద్వారా సాధించవచ్చు అని చెప్పారు. నేడు ఒంగోలులో జరగనున్న ప్రజా యద్దన సాంస్కతిక సభకు టంగుటూరు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విరసం నాయకులు చల్లపల్లి నరసింహం, తులిబిల్లి అశోక్ బాబు, తుల్లిబిల్లి క్రాంతి, శ్రీధర్, ఏసు, అశోక్, కమలాకర్ పాల్గొన్నారు.

బిజెపిది మొసలి కన్నీరు : సైదా

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఎన్నికల నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారని ఎపిసిసి అధికార ప్రతినిధి షేక్ సైదా తెలిపారు. దేశంలో త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, గత పదేళ్లలో రెట్టింపు చేసిన గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గించినట్లు ఆయన ఎద్దేవ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అదానీ అక్రమ ఆర్థిక లావాదేవీలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రజల దష్టిని మళ్లించేందుకే కంటి తుడుపు చర్యగా గ్యాస్ సిలిండర్‌పై రూ.200 తగ్గిస్తూ కేంద్రం ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు.దేశంలో సుమారు 31.37 కోట్ల లబ్ధిదారుల నుంచి గ్యాస్ ధరల పెంపు పేరుతో పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం రూ.8,33,640 కోట్లను దోపిడీ చేసినట్లు తెలిపారు. రాష్టంలో అధికారంలో ఉన్న వైసిపి పని తీరు తీవ్ర ఆక్షేపణీయంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అలంబిస్తున్న ప్రభుత్వాలను సాగనంపాలన్నారు.



చెరుకూరు దేవాలయంలో వరలక్ష్మి వ్రతం

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ప్రజాశక్తి-పర్చూరు

మండలంలోని చెరుకూరు శ్రీ త్రివిక్రమ స్వామి దేవస్థానంలో శ్రావణపౌర్ణమికి వచ్చు శ్రావణ శుక్రవారం రోజు అత్యంత వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. 300 మంది మహిళలు వరలక్ష్మి వ్రతం అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు నల్లూరి సీతా రామా చార్యులు, శ్రీనివాసమూర్తి, కృష్ణమా చార్యులు, ఫణి రామల లింగేశ్వర శర్మ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమాలను ఇఒ ఎం నాగయ్య పర్యవేక్షించచారు.

అంగన్వాడీ ఆయా మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు బియర్ పాఠశాలలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రంలో పనిచేసే సహాయకురాలు బట్టు కుమారి (55) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతురాలికి ఒక కుమార్తె ఉన్నారు. ఈమె మృతదేహానికి సిఐటియు నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

4న ఉపసర్పంచి ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

ప్రభుత్వం ప్రకటించిన ఉప సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా మండలంలోని శంఖవరప్పాడు పంచాయతీ నందలి ఉప సర్పంచ్‌కు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా డి గంగాధరరావు వ్యవహరించనున్నారు. మొత్తం 12వార్డు సభ్యులు కలరు. ఇటీవల 8వ వార్డుకు ఎన్నిక జరిగినది. దీంతో మొత్తం 12వార్డుల సభ్యుల స్థానాలు భర్తీ అయినవి. 4న ఉదయం 11గంటలకు ఉప సర్పంచ్ పదవికి ఎన్నికలు జరగనున్నది. ఏ కారణం చేతనైనా ఎన్నిక వాయిదా పడినట్లయితే మరుసటి రోజైన 5న ఉదయం 11 గంటలకు ఉప సర్పంచ్ పదవికి ఎన్నిక నిర్వహించబడును. ఎన్నిక నోటీసులను సర్పంచ్‌తో పాటు మొత్తం 12మంది వార్డు సభ్యులకు అందజేశారు.

మురుగు కాలువలకు మరమ్మతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ప్రధాన మురుగు కాలువ (బిఎం)ను ఏడాది రూ.30లక్షలతో అభివృద్ధి చేశారు. కానీ ఉన్న పాత కాలువ కట్టలు లోతుగా త్రవ్వడంతో నూతన కట్టలు బలహీనపడి కాలువలోకి జారిపోయాయి. పట్టణ ప్రధాన అక్విడాట్ నుండి అక్కవారిపాలెం వెళ్లే మార్గంలోని వంతెన వరకు ఈ పనులు చేపట్టారు. కానీ పనులలో అవినీతి కారణంగా కాలువ కట్టలు బలహీనపడి జారిపోయాయని రైతుల ఆరోపించారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడం వలన జారిన కాలువ కట్టలు అలాగే ఉండిపోయాయి. అధిక వర్షాలు కురిసి ఉంటే ఈపాటికి కట్టలు తెగిపోయి ఉండేవని రైతులు చెబుతున్నారు. దీంతో ప్రస్తుతం కాలువ కట్టలను గుత్తేదారు మరో మారు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికైనా బలహీనపడ్డ కట్టలను పూర్తి స్థాయిలో పటిష్టంగా ఉండేవిధంగా పనులు జరిపించాలని రైతులు కోరుచున్నారు.

ఓటర్ల సర్వే బాధ్యతగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - చీరాల

ఆధారాలు లేకుండాఓటర్లు జాబితాలో ఓటర్ల పేర్లు తొలగించవద్దని కలెక్టర్ పి రంజిత్ బాషా తహసీల్దార్లను ఆదేశించారు. చీరాల మున్సిపాలిటీలోని వుడ్ నగర్ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలో మృత్యులు, వలసలు వెళ్లిన వారు, ఒకే పేరుమీద రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారిని కలెక్టర్ స్వయంగా వెళ్ళి శుక్రవారం విచారించారు. వుడ్ నగర్‌లో ఓటర్లు జాబితాలో మృతి చెందిన ఓటర్ల వివరాలు వారి కుటుంబ సభ్యులను అడిగి, వలసలు వెళ్లిన వారి కుటుంబాల వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరావు, మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి, ఎలక్షన్స్ సుపర్డెంట్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

వేటపాలెం : క్షేత్రస్థాయిలో మృతుల ఓటర్ల తొలగింపు ప్రక్రియ పక్కాగా ఉండాలని కలెక్టర్ రంజిత్ భాష అధికారులకు సూచించారు. చిన్నగంజాం మండలం సోపిరాలలో మృతుల ఓటర్ల తొలగింపు ప్రక్రియను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల తొలగింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా సమగ్ర సమాచారంతో చనిపోయిన వారి ఓట్లు, గ్రామంలో దీర్ఘకాలికంగా లేని వారిని తొలగింపులో చట్టప్రకారం ప్రొసీజర్ ఫాలో కావాలని స్థానిక అధికారులను ఆదేశించారు. 272, 273, 274బూతు లెవలలో 165ఓట్లను తొలగించగా వాటిని ఏరకంగా తొలగించారో కలెక్టర్ మళ్ళీ వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట చిన్నగంజాం తాసిల్దార్ పీ పార్వతి, వీఆర్వో సత్యం ఉన్నారు.



చీరాలలో తొలగించిన ఓట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

జగనన్న కాలనీలపై దృష్టి సారించాలి : మంత్రి మేరుగ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో నిర్మాణాల వేగవంతం చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ పథకంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని ప్రభుత్వం ముందుగానే అందిస్తున్నందున లబ్ధిదారులు గృహాలు ప్రారంభించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పొదుపు సంఘాల నుండి రూ.30వేల రుణాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీనితో బేస్మెట్ పూర్తిచేసుకుని వచ్చే బిల్లులతో నిర్మాణ పనులు ప్రారంభించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి అర్జునరావు, రేపల్లె ఆర్డిఓ జగన్నాథం పార్థసారథి, అధికారులు ఎంపీపీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మంత్రి మేరుగ

టిడిపితోనే ఎస్‌టిలకు ప్రయోజనాలు : ఎంఎల్‌ఎ ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపితోనే ఎస్టీల ప్రయోజనాలు నెరవేరుతాయని బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ సెల్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాద పూర్వకంగా కలిశారు. గిరిజన తెగల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మేనిఫేస్టోలో చేర్చేవిధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన కార్పొరేషన్ ద్వారా అనేక మందికి లక్షల రుణాలు టిడిపి ప్రభుత్వంలో ఇచ్చినట్లు తెలిపారు. ఉప ప్రణాళిక నిధులతో ఎస్‌టి కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. వైసిపి అధికారంలోకి వచ్చాక గిరిజనులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించడం వల్ల గిరిజన గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. మైదాన ప్రాంతాలలో రిజర్వాయర్లు, డ్యాములు, చెరువులలో చేపలు పట్టుకొని జీవించే మత్స్యకార సొసైటీ సభ్యులకు మత్స్యకార భరోసా అవకాశం కల్పించాలన్నారు. జీవో నెంబర్ 217రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, శ్రీనివాసరావు, అద్దురి వెంకటేశ్వర్లు, ఇండ్ల శ్రీనివాసరావు, పొన్నరుసు వెంకటేశ్వర్లు, చిన్నగంజం అధ్యక్షుడు రాచూరి కుమార్ పాల్గొన్నారు.



ఎస్‌టి ప్రతినిధులతో ఎంఎల్‌ఎ ఏలూరి

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్: కరణం వెంకటేష్

ప్రజాశక్తి - వేటపాలెం

వైసిపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తున్నట్లు వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో నూతనంగా మంజూరైన వివిధ రకాల పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. అర్హత ఉండి పెన్షన్ రావటం లేదనే వారు ఎవరైనా ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని చెప్పారు. మండలానికి 275నూతన పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. మరో 301 పెన్షన్లు రానున్న రోజులలో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నేతాజీ, ఎంవిఎస్ శర్మ, ఎఒ ఐ కాశీ విశ్వనాథం, రామన్నపేట సర్పంచి కందేటి రమణ, వైసిపి నాయకులు శ్రీనివాసరావు, అందే కృష్ణ, బొడ్డు సుబ్బారావు, మస్తాన్, పులి వెంకటేశ్వర్లు, లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న కరణం వెంకటేష్

చీరాలలో యువకుడి కిడ్నాప్ కలకలం

ప్రజశక్తి - చీరాల

పట్టణంలోని బందావారివీధికి చెందిన రవి తేజ అనే యువకుడుని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని వెళ్లడం పట్టణంలో కిడ్నాప్ కలకలం రేపింది. తెనాలి, విజయవాడ ప్రాంతాల్లో బంగారం, వెండి తెచ్చి చీరాల పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరలకే విక్రయించే క్రమంలో కొనుగోలు చేసిన వ్యాపారులకు డబ్బులు చెల్లించలేదని ఏడాది క్రితం చీరాల ఒకటో పట్టణ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఇటీవల తెనాలికి చెందిన ఓ వ్యాపారి తన వద్ద వెండి వస్తువులను తీసుకుని డబ్బు చెల్లించక పోవడంతో తెనాలి 2వ పట్టణ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం తెనాలి పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని స్టేషను తీసుకెళ్లారు. అయితే మొదట్లో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని అనుకున్నారు. రవితేజ అనే యువకుడుని తన ఇంటి వద్ద నుండి కారులో తీసుకు వెళ్ళిన వాళ్లఉ పోలీసులేనని చీరాల ఒకటవ పట్టణ సీఐ మల్లికార్జునరావు స్పష్టం చేశారు. కిడ్నాప్ కాదని అన్నారు.


పేరిరెడ్డికి ఉత్తమ హెచ్‌ఎం అవార్డు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్



పిడపర్తి పేరిరెడ్డి

రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డుకు ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పిడపర్తి పేరిరెడ్డి ఎంపికయ్యారు. 1992లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరారు. 2003లో స్కూల్ అసిస్టెంట్ (సోషల్ స్టడీస్)గా పదోన్నతి పొందారు. 2010 నుండి 2017 వరకు ఎఫ్‌ఎసి హెచ్‌ఎంగా, 2017లో రెగ్యులర్ హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించారు. 2000సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఎన్సిసి అధికారిగా పని చేస్తూ సేవలందిస్తున్నారు. 2009 లో నేషనల్ గ్రీన్ కోర్ పర్చూరు డివిజన్ గ్రీన్ మాస్టర్ ట్రైనర్‌గా పనిచేశారు. 2002, 2003లో ఎన్సిసి గుంటూ రు గ్రూపు నందు ఉత్తమ ఎన్సిసి అధికారిగా అవార్డు వరించింది. 2008లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. 2010లో జనవరి 26న అప్పటి ప్రకాశం జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండే చేతుల మీదుగా ఉత్తమ గ్రీన్ పాఠశాల అవార్డు అందుకున్నారు. 2011, 2016లో తిరుపతిలోని సివిఎన్, తేజ చారిటబుల్ ట్రస్ట్ నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు తీసుకు న్నారు. 2021లో ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తక రచయితగా పని చేసి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపికైనందుకు పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు చెంచు పున్నయ్య, పాఠశాల కరస్పాండెంట్ గోరంట్ల పున్నయ్య, పాఠశాల సిబ్బంది పేరిరెడ్డిని అభినందించారు.



ప్రకృతి వ్యవసాయంపై గుజరాత్ అధికారుల పరిశీలన

గుజరాత్ అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను గుజరాత్ నుండి వచ్చిన అధికారుల బృందం మండలంలోని కోలలపూడిలో శుక్రవారం పరిశీలించారు. స్థానిక రైతు బోలగాని వెంకటస్వామి పొలంలో పంటలు బలంగా ఉండేందుకు దోహదపడే ద్రవ జీవామృతం, పురుగుల నివారణకు దోహదపడే నియమాస్త్రంని ఉపయోగించి పండించిన పంటలను స్థానిక, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గుజరాత్ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ఏపీలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పండిస్తున్న పంటలను అధ్యయనం చేయడానికి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి వాణిశ్రీ, కోఆర్డినటర్ వెంకట్రావు, పిడిఎం ఎస్ బ్రహ్మయ్య, ఏటిఎం వాసు బాబు, ఏపిఎం రాజారత్నం, సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్, రహమాన్ పాల్గొన్నారు.

250 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఉండాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యంపై అపోహలు లేకుండా ఉండాలన్నారు. వలివేటి సత్యవాణి తృతీయ వర్ధంతి సందర్భంగా మండలంలోని వంకాయలపాడులో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 250మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని న్యాయవాది రావి సత్యనారాయణ ప్రారంభించారు. పావులూరి చెన్నకేశవాచార్యులు హాజరై మాట్లాడారు. శిబిరంలో ఈసిజి, షుగర్ పరీక్షలు చేసి చేశారు. డాక్టర్ విష్ణుప్రియ, జివివి చైతన్య, సయ్యద్ నజీబ్ ఉల్లా, శరవణ్, ఆకాష్ వైద్య సేవలందించారు. కార్యక్రమంలో వలివేటి రామారావు, కుక్కపల్లి బుచ్చిబాబు, వైద్య శిబ్బంది పాల్గొన్నారు.

సిపిఎం పోరుబాట..

పాదయాత్రను జయప్రదం చేయండి

- ఈ నెల 10 నుంచి 23 వరకు నిర్వహణ
- 14 రోజులు 300 కిలోమీటర్ల పాదయాత్ర
- సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించి జిల్లా అభివద్ధికి రూ.10 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట-పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పిలుపునిచ్చారు. ఈ నెల 10 నుండి 23వ తేదీ వరకు 14 రోజులు పాటు 300 కిలోమీటర్లు సిపిఎం పోరాట బాట- పాదయాత్ర సాగుతుందన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఏర్పడి 53 ఏళ్లయినా అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదన్నారు. పాలకుల నిర్లక్ష్య ధోరణితో ప్రకాశం జిల్లా అభివృద్ధి చెందిన ప్రాంతాలు నెల్లూరు, బాపట్ల జిల్లాలకు వెళ్లి పోయాయన్నారు. విద్య, వైద్య రంగాలు నేటికీ ఆశించిన రీతిలో అభివృద్ధి చెందలేదన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను శంకుస్థాపన చేసి 25 ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయటంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. ప్రకాశం జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదని, దీంతో ఉద్యోగ, ఉపాధి కోసం జిల్లా ప్రజలు వలస వెళ్లిపోతున్నారన్నారు. జిల్లాలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పోరుబాట - పాదయాత్ర కార్యక్రమాన్ని ఈ నెల 10న దొనకొండలో ప్రారంభించి సుంకేశుల, మార్కాపురం, కనిగిరి, కొండపి, సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాలలో ఈ నెల 23 వరకు కొనసాగుతందన్నారు. 14 రోజుల పాటు 300 కిలో మీటర్లు పాదయాత్ర జరిగేలా రూట్‌మ్యాప్ సిద్ధమైందన్నారు. ప్రకాశం జిల్లాను అభివృద్ధిని కాంక్షించే మేధావులు, ప్రజాతంత్రవాదులు, ప్రజలు, విద్యార్థులు, యువత భాగస్వాములై పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వెనుకబాటుతనానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చి జిల్లా అభివద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పది వేల కోట్ల రూపాయలు ప్యాకేజీని ప్రకటించాలన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్, వాన్‌పిక్ భూములల్లో పరిశ్రమలు, ప్రకటించిన ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా వెజిటేబుల్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి.. ఉపాధి కల్పించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు. కొత్త పట్నం హార్బర్‌ను నిర్మించాలని, ఒంగోలు డెయిరీని అమూల్ సంస్థకు అప్పగించకుండా ప్రభుత్వమే నిర్వహణ బాధ్యత తీసుకోవాలని, సంక్షోభంలో ఉన్న గ్రానైట్, పలకల పరిశ్రమను కాపాడాలని కార్మికులకు ఉపాధి కల్పలన కల్పించాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తి చేసి రబీ సీజన్‌కు నీరు అందించాలని, ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయించాలని, నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ చెల్లించాలని కోరారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మతు చేసి ఈ సీజన్లోనే ప్రారంభించాలన్నారు. నిలిచిపోయిన సంగమేశ్వరం పాలేటిపల్లి రిజర్వాయర్ల పనులు ప్రారంభించాలని కోరారు. జిల్లాలోని లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్‌డ్యామ్‌లు, చెరువులను ఇతర నీటి వనరులను అభివద్ధి చేసి సాగు నీరందించాలన్నారు. ప్రధాన సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ కోతల వల్ల

పంటలు ఎండిపోతున్నాయి..

బల్లికురవ సబ్‌స్టేషన్ వద్ద రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

'కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. 24 గంటలూ పొలం వద్ద కాపలా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. వేళా పాళా లేని విద్యుత్ కోతలతో మోటార్లు కాలిపోతున్నాయి. దీంతో పంటలు పూర్తిగా ఎండు ముఖం పడుతున్నాయి.' అని రైతులు వాపోయారు. ఇదే పరిస్థితి కొనసాగితే తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బల్లికురవ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద అద్దంకి-సంతమాగులూరు రోడ్డుపై రైతులు బైఠాయించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రోజుకి 9 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్ ఇస్తామని చెప్పి కనీసం రెండు గంటలు కూడా సక్రమంగా విద్యుత్తు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికే వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి మిరప, పత్తి, కంది, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేశామని, వర్షాలు లేకపోవడంతో పూర్తిగా బోర్ల పైనే ఆధార పడాల్సి వచ్చిందన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పనిచేసే అధికారులలో ఏ ఒక్క అధికారి కూడా ఫోన్ చేస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. ఎస్సై వేమన ఫోన్లో రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారులతో తాను మాట్లాడతానని చెప్పడంతో రైతులు ఆందోళన విరమింపజేశారు.



ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడు రాఘవరెడ్డిని ఒంగోలులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల వైసిపి ఇన్‌ఛార్జి వెంకటేష్



కంప్యూటర్ల ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట

కేంద్రీయ విద్యాలయలో మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కేంద్రీయ విద్యాలయకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ రూ.11 లక్షలతో అధునాతనంగా 30 కంప్యూటర్లతో కూడిన ల్యాబ్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఒంగోలు కేంద్రీయ విద్యాలయకు చేరుకున్న మాగుంటకి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూర్యప్రకాశరావు, వైసిపి నాయకులు బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాద్, ఆత్మకూరి బ్రహ్మయ్య, ఒంగోలు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలో నాణ్యమైన బోధన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు

వైద్య విద్యార్థులు అంకిత భావంతో, ప్రాక్టికల్ అప్రోచ్‌తో వుండాలని, ఒంగోలు వైద్య కళాశాలలో అత్యుత్తమ నాణ్యమైన బోధన అందుతుందని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు తెలిపారు. 2023-24 బ్యాచ్ మొదటి రోజు ఒరైంటేషన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో చేరిన విద్యార్థులకి ఉపదేశం చేశారు. ముఖ్యఅతిథిగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్ మాట్లాడుతూ సమాజంలో అత్యంత గౌరవీయమైన వృత్తిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎలిజిబెత్ పాల్గొన్నారు.

ఇవి ప్రజాప్రభుత్వాలు కావు..

- అదానీ, అంబానీ క్షేమాన్ని కోరేవి..
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-పంగులూరు

అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాప్రభుత్వాలు కాదని, ఇవి అదానీ, అంబానీల క్షేమాన్ని, లాభాలను కోరే ప్రభుత్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రస్థాయిలో సిపిఎం నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పంగులూరులో జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడారు. 2017-8 లో నాలుగు శాతంగా ఉన్న నిరుద్యోగం, 2022లో ఏడు శాతానికి పెరిగిపోయిందని అన్నారు. రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయని, పేదలు, మధ్యతరగతి ప్రజానీకం ధరల కోరల్లో చిక్కుకుపోతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపే భారాలకు వ్యతిరేకంగా ప్రజలంతా కదిలి నిరసన తెలియజేయాలని, ఆందోళనల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ప్రజలపై మోపిన భారాలు తగ్గించే వరకు ఆందోళన కొనసాగుతుందని అన్నారు. సిపిఎం జిల్లా నాయకుడు వినోద్‌బాబు మాట్లాడుతూ సిపిఎం చేసే ఈ పోరాటానికి ప్రజల మద్దతు కావాలని కోరారు. అనంతరం పంగులూరు సచివాలయ కార్యదర్శి సునీతకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని బైటమంజులూరు, కల్లంవారిపాలెం గ్రామాలలో కూడా సచివాలయ కార్యదర్శులకు వినతి పత్రాలను సమర్పించారు. కార్యక్రమాల్లో మహిళా సంఘం జిల్లా నాయకులు రాయిని కష్ణకుమారి, తలపనేని సుబ్బారావు, ఆదాంసాహెబ్, పూసపాటి సుబ్బరాజు, రామచంద్ర రాజు, ఎ.రాజు, గుడిపాటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు

'రైతు భరోసా' శుభపరిణామం

- ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు - లబ్ధిదారులకు చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిసిఆర్‌సి కార్డులు పొందిన కౌలు రైతులు, అటవీ భూములు, దేవాదాయ భూములను సాగు చేసుకునే కౌలు రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా అందించడం శుభపరిణామమని ఇన్‌చార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో భాగంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత నగదు జమ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి ఇన్‌చార్జి కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులైన రైతులకు బ్యాంకు చెక్కును అందించారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు రైతు భరోసా ఇవ్వడం గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.